కీర్తనలు

# వేంకటేశ్వర స్వామి వారి భజన కీర్తనలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుపు మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!


మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటీ కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ వేంకటేశ్వరాయ నమః

# శ్రీ వేంకటేశ్వరస్వామివారి భజనకీర్తనలు



: ప్రకాశకులు :

ప॥ గో॥ జిల్లాబోర్డు అధ్యక్షులై ప్రజానురంజకులని ప్రఖ్యాతిగాంచిన

శ్రీ మాగంటి సీతారామదాసుగారు, చాటపఱ్ఱు

అక్టోబరు 1959

# విజ్ఞాపన

గౌరవనీయులగు మంత్రివరేణ్యులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, సెంట్రలు గవర్నమెంటు మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ మాజీమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి, ఆంధ్ర ప్రదేశ్ మాజీమంత్రి కీ॥ శే॥ శ్రీ కళా వెంకట్రావుగార్ల ఆదరాభిమానములును, తదితర పెద్దల ఆశీర్వాదమును, ఏలూరు వేంకట్రామ్ పవర్ ప్రెస్ ప్రొప్రయిటరు శ్రీ ఈదర వేంకట్రామయ్యాపంతులుగారి సత్సహాయమును పొందిన శ్రీ వెంకటేశ్వర స్త్రీ భజనసమాజము (చాటపర్రు) వారిచే కీర్తనచేయబడు శ్రీ వేంకటేశ్వర స్వామివారి భజనకీర్తనలు మరికొన్ని క్రొత్తకీర్తనలను చేర్చి భక్తులందరు గానముచేయుటకు అందజేయబడినవి.

ఇట్లు

**మాగంటి సీతారామదాసు,**

మాజీ యం. ఎల్., సి.

మాజీ పశ్చిమగోదావరిజిల్లా ప్రెసిడెంటు

చాటపర్రు

# విషయసూచిక


| | | | పుట |
|---|---|---|---|
| | వినాయక ప్రార్థన | ... | 1 |
| | సరస్వతీ ప్రార్థన | ... | 1 |
| 1. | శ్రీమంతము - శృంగారము - రత్నాలహస్తము | ... | 2 |
| 2. | ఖంగ్ ఖంగ్ ఖంగ్ ఖంగ్ - గంటానినాదం | ... | 2 |
| 3. | ముందెవ్వరినో - మునుపెవ్వరనో | ... | 3 |
| 4. | కొండల - కోనలలో గోవిందుని | ... | 4 |
| 5. | పంజరమునఁబడి యుంటినే | ... | 4 |
| 6. | తిరుమలవాసా ! వెంకటరమణా ! | ... | 5 |
| 7. | అండాండమంతా - పిండాండమంతా | ... | 5 |
| 8. | ఎందుల కీ దేహం - సందేహం | ... | 6 |
| 9. | కొండలపైనా - కోతులగుంపులో-కోదండరాముడవా ? | ... | 7 |
| 10. | నీలాకాశం - నీ కిరీటం | ... | 7 |
| 11. | పాచిక లాడినావటఁగా | ... | 8 |
| 12. | ఎందరెందరు ఏమైనారో - ఏవేళా | ... | 9 |
| 13. | ఇంతేనా ? ... గతి నీవే యనుచున్నా | ... | 9 |
| 14. | ఏడుకొండల వెంకటరమణా | ... | 10 |
| 15. | కన్నీటిబొట్టులోనే - కన్నానులె నిన్నే ! | ... | 11 |
| 16. | ఉదరపోషణార్థం - మనసా ! | ... | 12 |
| 17. | పుటకేమాయ - కిటుకే తెలియ | ... | 13 |
| 18. | ఎందాకను నిను వెదకుదునో - నా. | ... | 14 |
| 19. | వెంకటాచలవాసా ! - వెంకటరమణా ! రమణా ! | ... | 14 |
| 20. | మధురం వెంకటరమణుని నామం | ... | 15 |

| | | |
|---|---|---|
| 21. నీపూర్వగాథ వినరా | ... | 17 |
| 22. దయరాదా ఇక దయరాదా | ... | 17 |
| 23. మోక్షద్వారం చేరాలంటే | ... | 18 |
| 24. ఏమైపోవాలో ? లోకం - ఏమైపోవాలో ? | ... | 21 |
| 25. వెంకటరమణా - వెంకటరమణా | ... | 22 |
| 26. ప్రధానం ప్రతి జీవియు | ... | 22 |
| 27. ఆశల కంతేదీ - అన్నా | ... | 23 |
| 28. ఓ సకలసృష్టి స్థితిలయకారణా ! | ... | 24 |
| 29. అమ్మా ! మాయమ్మా ! ఆ మంగాపురినుంటివా ! | ... | 25 |
| 30. ఎందున్నావో ! వేంకటేశా ! | ... | 26 |
| 31. ఏడుకొండలవాస ! శ్రీ వేంకటేశ ! | ... | 27 |
| 32. రావోయి వేంకటేశా ! | ... | 29 |
| 33. జీవ ! నీవు జీవితపూజకు | ... | 30 |
| 34. మానవమా ? ఓ వెంకటేశ్వరా ! | ... | 30 |
| 35. గోవింద గోవిందా | ... | 31 |
| 36. ఓటికుండ - దేహం | ... | 32 |
| 37. ఉయ్యాల, ఉయ్యాల, ఉయ్యాలా | ... | 34 |
| 38. గరుడ వాహనారూఢుడవై | ... | 36 |
| 39. ఇంతాజాలిలేదా | ... | 37 |
| 40. ఎందులకో ? యీ తాపత్రయంబు | ... | 38 |
| 41. ఓ అమ్మా ! అలివేలమ్మా ! | ... | 39 |
| 42. దశావతారా దర్శనమీయవా ! | ... | 40 |
| 43. కన్నులు గ్రుడ్డివి కాకుంటేను | ... | 43 |
| 44. బంగరుపూతల గోపురం | ... | 44 |
| 45. రత్నఖచిత హస్తంవాడా ! | ... | 45 |
| 46. నీలాల నవ్వుపై | ... | 46 |

47. మోహనమురళీ గానములో ...

48. అలిగితివా? అలసితివా? ... 47

49. ఏదో ఒకదారి తండ్రీ! ... 48

50. గోవుల కాశావా! ... 49

51. హరిమధుసూదన గోవిందా! ...

52. నీ కెందుకో కోపము ... 51

53. తులలేని భాగ్యం ... 52

54. విననైతి వేణూగానం ... 52

55. క్షీరము కరువై పోయెనహో ... 53

56. అయొ పాపాంధుల్ రాళ్ళయినారా! ... 54

57. విసుకెత్తదా జీవహింసా! ... 55

58. ఒహో వడ్డీకాసుల బాబు! ... 56

59. ఎఁగటు డిడ్డీలో ... 56

60. ఓ ఏడు కొండల వాసా! ... 57

61. మంగళమో శ్రీ వెంకటరమణా! ... 58

62. లాలీ! లాలీ! వెంకటరమణా! ... 58

# శ్రీ వేంకటేశ్వర స్వామివారి భజన కీర్తనలు

STATE CENTRAL LIBRARY HYDERABAD

("గజాననయనుచు సదా" మాదిరి)

## వినాయక ప్రార్థన

ప. దయాపర హరతనయా – దయను జూడుమయ్యా

అ. ప. కాయకష్టవిఘ్నకరముల కటకటా భరింపలేక
నీ యుపదేశముగొన నిదె – భజింతును వినాయకా ఓ

||దయా||

చ. వలదు వలదు నాకికే – ధనధాన్య సంపద
పిలచినంతఁ బలుకుచున్న – జాలు దేవరా
అలరు మృణాళముల సరసి – నరసి కేళిఁ దేలువేళ
లలితగతిని హారతి నీకిడెదు భాగ్యమున్నఁ జాలు ||దయా||

## సరస్వతీ ప్రార్థన

ప. సుమసమ సుకుమారవల్లీ ! సమధిక గుణవల్లీ! ||సుమ||

అ. కమలజురాణీ ! – శుకపికవాణీ !
విమల మృదులరవ వీణాపాణీ ! ||సుమ||

చ. కలవిద్యల కీవె తల్లి – కావుగా
తులఁదూగఁగ నీ సములేరీ
జిలిబిలి సుధలనొలుకు సుఖనాదము
అలరఁగ గానముసేయు శారదాంబ ||సుమ||

1. ("ఏకాంతము సాయంత్రము" మాదిరి)

శ్రీమంతము శృంగారము రత్నాలహాస్తము
కనుగొంటిని కనులారగ - ఓహో- కరుణాకర ॥శ్రీ॥

1. శ్రీవెంకటేశా-ఈకొండలె నీమేడలానా జగదీశ్వరా
ఆనందమె ఆనందమె బ్రహ్మానందమె ॥శ్రీ॥

2. ఓ నీలవర్ణా నీలాలహా-నీ నీలికాంతిలో లీనమయ్యాగా
ఆయందము ఆచందము - నీకే చెల్లునుగా ॥శ్రీ॥

3. ఏనాటికైనా మాతల్లిని - మాతల్లి మంగతాయారును
నీ చెంతను గననోతునా - మీపదముల బడలేనా ॥శ్రీ॥

4. ఓ అమ్మ నీవె రావమ్మ రా! మాఅయ్య చెంతకు రా! తల్లిరో!
అయ్యకోపము అల్లెయుండునా-అమ్మా! రావమ్మా॥శ్రీ॥

2. ("ఘల్లు ఘల్లు గజ్జల సంగీతం" మాదిరి)

ఖంగ్ ఖంగ్ ఖంగ్ ఖంగ్ గంటానినాదం
కొండలసందు ఆ గోపురమందు చెవి కొకవిందు ॥ఖం॥

1. "ఓ ... బాటసారిబాబు!- వెంకటరమణాగోవింద"యనరా
"ఆ ... గోపురపుశిఖరము-కనువిప్పిగనరా-చెవియొగ్గివినరా
అదిగో కనువించురా - అదిగో వినుపించురా
గోపురమదియె నాదంబదియె - కనరా వినరా" ॥ఖం॥

2. "ఓ ... వడ్డీకాసులవాడ ! - ఆపదమొక్కులవాడ
గోవింద" యనరా
"ఆ ... చూడుచూడు ఆలయం - బాపైన నదిగో - ఆ
కొండపైన

రార రారా బాబూ - పోయిచూద్దాం బాబు
పోయి పోయి పోయిరా - పండువెన్నెలరా గంట
మ్రోగునురా" ॥ఖంగ్॥

3. ("నీ వెవ్వరవో చిరునవ్వులతో" పాడిరి)

ముందెవ్వరినో మును పెవ్వరినో
నే డీ జన్మము లభియించె
"శ్రీ వెంకటేశ" యనిపించె "శ్రీ వెంకటేశ యనిపించె" ॥ము॥

1. నే తలంచిన పిలచిన నీపేరే
నాకలలోఁ గనునది నీరూపే
ఓహో వెంకటరమణా! నీ దయచే
ఈ జ్ఞానమె యుదయించె "శ్రీ వెంకటేశ" యనిపించె
"శ్రీ వెంకటేశ" యనిపించె ॥ముం॥

2. వరహాలను ముందరబోసినను
రతనాలను గంపలఁదెచ్చినను
నీముందర దిగదుడుపంటాను
నీరూపమె కనుపించె "శ్రీ వెంకటేశ" యనిపించె
"శ్రీ వెంకటేశ" యనిపించె ॥ముం॥

3. నీ కొండల లోయలఁ జూచుటచే
నీదండనె యుండుద మనిపించె
ఓ భక్తవత్సలా! నీతలఁపే
ఈలోకమె మరపించె "శ్రీ వెంకటేశ" యనిపించె
"శ్రీ వెంకటేశ" యనిపించె ॥ముం॥

4. ("అందమె ఆనందం" మాదిరి)

కొండల కోనలలో
గోవిందునిఁ గొలువఁగ రారండీ ॥కొండ॥

1. వడివడి నడచుచు రండీ
గడబిడ సేయక రారండీ
ఎదలో ... శ్రీరమణునినామం
స్మరణను సేయుచు రారండీ ॥కొండ॥

2. ముందుగఁ బుష్కరిణీస్నానం
ఆవల శ్రీరమణునిరూపం
ఆనందరత్నాలహాస్తం
హేమమణిమయ రత్నకిరీటం ॥కొండల॥

5. ("పాడుజీవితము యవ్వనం" మాదిరి)

పంజరమున బడి యుంటివే తడఁబడకే గజిబిజిచిలుకా
"తిరుపతి వెంకటరమణా" యనవె మనసా ... ॥పంజ॥

1. నవరంధ్రాలా నానాపంకిలలంపటమునఁ బడి
జివికెడు దేహము పంజరమెకాదా
దానిలో చిలుకా నీవేకాదా మనసా మనసా ॥పంజ॥

2. రకరకాల భావాలెతిగిన
రంగులచిలుకవు నీవే నైతే "శ్రీరమణా" యనవె
బంధనములుఁదెగిపోగిరిపోదువు క్షణములో మనసా॥పంజ॥

3. పంచమహాపాతకములె నైనా
పంచాక్షరియను మంత్రమహిమచే పటాపంచలేగా
పలుకవె మనసా సలుపవె జపము కలుగును ముక్తి ॥పంజ॥

6. ("విధి రాకాసి కత్తులుదూసి" మాదిరి)

తిరుమలవాసా ! వెంకటరమణా !
దరిశన మివ్వింపవా ! ... ... ఓ ... ... ॥తిరు॥

1. ఈ జగమంతా నీ లీలలేకదా
హే వెంకటేశ్వరా ! ... ...
నీపదసేవc బడయcగగలనా
నీ తనయుcడ గద నే ... ... ఓ ... ... ॥తిరు॥

2. ఈజ్ఞానమంతా నీదయవలనని
అరయcగ గలిగితినీ
కరుణాహృదయా ! దరిశనమీయవ !
వెంకటాచలవాసా ! ... ... ఓ ... ... ॥తిరు॥

3. అలివేలమ్మా మా అయ్యచెంతకు
రా ! తల్లి రావమ్మా !
నీ పదకమలము లరసినc జాలు
అలివేలు శ్రీరమణా ... ... ఓ ... ... ॥తిరు॥

7. ("నీ పేరు విన్నా - నీ రూపుగన్న" మాదిరి)

అండాండమంతా-పిండాండ మంతా
బ్రహ్మాండ మంతా - నీవేగా ॥అండా॥

1. ఓ దీనపోషా ఓ శ్రీనివాసా
ఓ వెంకటాచలవాసా ! హా ! ॥అండా॥

2. నీవే తల్లివి నీవే తండ్రివి
బిడ్డలమే కద–మేమంతా హా!
నిన్నెరుఁగక–నేసము వానికి
నిలువఁగ నీడయె లేకుండుగా ॥అండా॥

3. పేరాస మదిలో బెరిగిన మనుజుఁడు
ధరణీతలమున వర్ధిల్లినా
నీ నామభజన నిరతము సలుపుదు
ఏనాటికైనా – నిను జేరలేనా ॥అండా॥

4. జపములు తపములు–సలుపఁగలేని,
భజనపరులను–బాలింపవా
శ్రీ వెంకటేశ్వర భజనసమాజము
వర్ధిలజేయుము శ్రీరమణా ॥అండా॥

8. ("అందమె ఆనందం" మాదిరి)

ఎందుల కీ సందేహం – సందేహం
ఎందుల కీ దేహం ॥ఎందుల॥

1. తప్పులతడ కీ – దేహం
ముప్పుల కీల – మూలాధారం
కనగా... ...ఎముకలగూడేగా
జీవుడు లేనిది – సారవిహీనం ॥ఎందుల॥

2. జుమ్మనియే – తుమ్మెదప్రాణం
హృదయాంబుజ – మునఁ గల సారం
అడుగంటినా... ...ఎగిరేదే తుమ్మెద
ప్రాణము గాలి – దేహము మన్నే ॥ఎందుల॥

8. తిరుపతి వెంకటరమణా !
శరణు శరణు – శేషశయనా !
మదిలో ... ...నీ నామస్మరణా
మానను మానను – శ్రీరమణా ॥ఎందు॥

9. ("కడి యెడమైతే పొరపాటు లేదోయి" మాదిరి)

కొండలపైన – కోతులగుంపులె – కోదండరాముఁడవా
గోగర్భాన–గోవులచిహ్నాలు–గోపాలకృష్ణుఁడవా ॥కొం॥

1. చేతులలో యీ శంఖుచక్రముల్–శేషశయనుఁడవేమో
చందమామ కొండలపైన–చంద్రశేఖరుఁడవేమో ॥కొం॥

2. లక్షలుండు హుండీసొమ్ము – లక్ష్మీపతివేమో
భిక్షమెత్తఁగ నీపదభక్తులు–భైక్షుకమూర్తివేమో ॥కొం॥

3. అరసి యరసి శంకరుఁడనుటకు – అర్ధనారీశ్వరుఁడవా
అక్కయైన అలివేలమ్మా – ఆవలఁ బోనేలా ॥కొం॥

4. రామకృష్ణులు, శివకేశవులు – నామభేదము లౌ నీకు
అజ్ఞానమునపలికినపలుకుల–నాదరింపుమో శ్రీరమణా॥కొం॥

5. శ్రీవెంకటేశ్వర – భజనసమాజము – దయతోఁ బ్రోవరా
నీసన్నిధికిఁ జేర్చుకోవా – వెంకటగిరి రమణా ॥కొం॥

10. ("జగమే మాయ బ్రతుకే మాయ" మాదిరి)

నీలాకాశం – నీ కిరీటం
నీ రత్నపీఠం – మా – ఆంధ్రదేశం ॥నీలా॥

1. తెనుఁగుదేశమూ – నెలవు నీకూ
దిగులు మాకేల నయ్యా తిరుమలేశా !

మాధవ లోటేమీ - మాకిక లోటేమీ
ముక్కోటి ఆంధ్రప్రజలకు మూర్ధాభిషిక్తా ॥నీలా॥

2. మారుమూలలూ - మారుమ్రోగుఁగా
మారణయంత్రాలధ్వనులు - మాధవ విన్నావా
వీరావేశాలే - మారణహోమాలే
మాకేమీ లేనేలేవే - మారక్ష నీవే ॥నీలా॥

3. ఆంధ్రభూమిలో అవతరింపుమా
ఆటంబాంబుల నెల్ల - అణగద్రొక్కుమా
భారతభూమిలో - భజనలు చెలరేగే
వరవెంకట - చలవాసా - భారము నీదే ॥నీలా॥

11. ("పందిట్లో పెళ్ళవుతున్నది" మాదిరి)

పాచికలాడినావటఁగా
ఇపు డాడుచుందువా? నిజమేనా? శ్రీరమణా ! ॥పాచిక॥

1. ఆ మహాంతుతో జతఁగూడి - ఆటలాడావా
నవ్వుచుఁ బ్రేలుచు వెంకటరమణా - ఆటలాడావా
నే నవు డాడనైతిగా - నినుఁ జూడనైతిఁగా
ఇపు డాడుదమా - శ్రీరమణా ! ॥పాచిక॥

2. పాచికలాడకపో తేపోనీ ఊయెఁలూగవా !
నాభవనమున కరుణాహ్లాదయా - ఊయలలూగవా !
ఊయెఁలూపుచుందును - జోలఁబాడుచుందును
దయలేదా శ్రీరమణా ॥పాచిక॥

3. ఊయెల లూగకపోయిన సరియే - దర్శనమీయవా !
నీ పదకమలము లరసినఁజాలు - దర్శనమీయవా !
హారతిఁబట్టుచుందును - కన్నుల కద్దుకొందును
రారాదా ! శ్రీరమణా ! ॥పాడిక॥

12. ("సుందరాంగ మరువగలేనోయి" మాదిరి)

1. ఎందరెందరు ఏమైనారో - ఏవేళా
నాకెందు కింత మమకారము నాపై - ఈవేళా
ఏడుకొండల వెంకటరమణా - ఏదారీ
నీ సన్నిధి నేఁజేర, నాకే దారి, దారిచూపుము శౌరీ
॥ఎంద॥

2. మానవుఁడనగా బొంగరమేఁగా - అననేల ?
తిరిగి, తిరిగి, భువిపైఁ బడునేకాదా - ఒకవేళా
ఎగురుచుండునా ? - తిరుగుచుండునా ? - ఆవేళా
ఈ మాయలలో మునిఁగి సదా మునిఁగి
తుద కదేగతిఁ గలిగి ॥ఎంద॥

3. ధనధాన్యంబులఁ - గోరుటలేదే - నాకేల ?
నీపదయుగళమునే - తాకగలేనే - నేనేలా ?
కడుగో గంజియొ చాలది చాలూ - నాకింకా
ఓ వెంకటరమణా - దయాభరణా - నన్నేలు
శ్రీరమణ ॥ఎంద॥

13. ("రారాదా మది నిన్నే పిలిచె గాదా" మాదిరి)

ఇంతేనా ?... ... ...గతి నీవేయనుచునున్నా
శ్రీవెంకటగిరి రమణా తుదకిదేనా నాగతి ॥ఇంతేనా॥

1. దేహమెండెండిపోతున్నది
బ్రతుకు భూభారమే కాసున్నది
ఏడుకట్లల్లో బిగిసే పోదునో
ఏడుకొండలవాసా ఏమయా ! ॥ఇం తేనా॥

2. నోటి మాటైనం బోకముందుగా
కాటిపాలైన; గాకముందుగా
ఒక్కపలుకైన దేవా ! పల్కవా !
ఒక్కమారైన తండ్రీ రావయా ॥ఇం తేనా॥

3. పూలగుత్తుల పూజ సేతురా
లాలిపాటల నిద్రఁబుత్తురా
కాలమయ్యెయ్యో పరుగులెత్తురా
ఏల రావయ్య వెంకటేశ్వరా ॥ఇం తేనా॥

14. ("నీకు పూర్తిగా తెలుసునుగా" మాదిరి)

1. ఏడుకొండల వెంకటరమణ
తిరుమల వెంకటాచలవాసా
దరిశనమిచ్చినఁ జాలునురా
నీదరిశన మిచ్చినఁ జాలునురా ॥ఏడుకొండల॥

2. కోరికదీర గోవిందస్వామితో
దరిశనమిచ్చినఁ జాలునురా
రత్నసంకుచిత విగ్రహ మరసిన
జన్మజన్మయనిపించునురా – జన్మజన్మ
యనిపించునురా ॥ఏడుకొండల॥

3. పాచికలాడిన యామహంతుతో
దరిశనమిచ్చినఁ జాలునురా
పాపనాశమున జలకములాడిన
కలుషరహితమానటఁగా-కలుషరహితమానటఁగా
॥ఏడుకొండల॥

4. నీ సతివైన అలివేలమ్మతో
దరిశనమిచ్చినఁ జాలునురా
షిా పదకమలము లరసినఁ జాలు
జన్మజన్మయనిపించునురా-జన్మజన్మయనిపించునురా
॥ఏడుకొండల॥

15. ("చిన్నారి చిట్టిపాపా - కన్నారి కనుపాపా" మాదిరి)

కన్నీటిబొట్టులోనే - కన్నానులే నిన్నే !
కన్నానుఁగాని - కనులెత్తగానే కనలేకపోయానే ॥కన్నీ॥

1. ఓ దీనపోషా ! ఓ శ్రీనివాసా ! శౌరి !
ఈ దీనునియెడలనా ? ఈ దాగుడుమూతలు ॥కన్నీ॥

2. కనుగ్రుడ్డికైనా - కనులిచ్చినావే - దేవా !
కనజాలె నా కురురాజే - కన్నార నీ విశ్వరూపం ॥కన్నీ॥

3. కనులున్న గ్రుడ్డిని - గద నేను తండ్రీ ! తండ్రీ !
కనులార నీ మూర్తినిఁ - గననిమ్ము కరుణాకర ॥కన్నీ॥

4. ఎన్నెన్ని జన్మలెత్తినఁగానీ - తండ్రీ !
నిన్నెందునా గనకున్న - మన్నులోనె కలసిపోనా ॥కన్నీ॥

5. శ్రీ వెంకటేశా ! శ్రీకరరూపా ! దేవా !
నాకంటఁ బడరాదా - నీవెంటనే బడి రానా ॥కన్నీ॥

16. ("కళ్ళు తెఱచి కనరా - సత్యం" మాదిరి)

ఉదరపోషణార్థం - మనసా
కాదుకాదు అర్థం - మనసా
దానధర్మములకే ॥ఉద॥

1. కలిగినదానిలో లేనిదీనులకు
ఫలమో కాయో పాలో నీళ్ళో
పాలు పంచియిడి బ్రతుకవె మనసా
ప్రాలుమాలి తెగనీల్గకె మనసా ॥ఉద॥

2. మాటలు కోటలు దాటఁగనేలా
పూటకు బత్తెము లేనిహీనులా
నోటికి ముద్దా అందఁజేయవే
ఏటికిలాగిన గోతికి లాగకె ॥ఉద॥

3. కళ్లుతెరచి నీ కలిగిన సిరులకు
ఒళ్ళుమరచియు దాహముఁ గనకే
ఇళ్ళు వాకిళులు నీ సిరులన్నీ
కళ్ళుమూసిన అంతా మన్నే ॥ఉద॥

4. దానధర్మముల దారమునందు
రాణభక్తి కుసుమములను గ్రుచ్చి
మానవజన్మకు సార్థకంబుగాఁ
గనవే వెంకటరమణుని సేవ ॥ఉద॥

**17.** ("జగమే మాయ - బ్రతుకే మాయ"మాదిరి)

పుటకే మాయ - కిటుకే తెలియ
ఏనాటి కీమాయ - దాటఁగలనో - హే వెంకటేశా ॥పుట॥

1. జనన మరణముల్ - జన్మదుఃఖముల్
జన్మరాహిత్యమా - సాధనమేదో ... ...
జగమంతా పిండాలే - జనులంతా కాకులే
చావుబ్రతుకులు - ఇంకెంతకాలమో -
ఇంకెంతకాలమో ॥పుట॥

2. కామక్రోధములు - కాలిసంకెళ్లు
కదలిన మెదలిన - కత్తెఱబోనే
కాలము కలికాలం - కత్తులపైసామే
కర్మసూత్రమెరుగనేజాలనేమో-కాలకర్మమో ॥పుట॥

3. పుణ్యనదులలో - మునిఁగినంతలో
పూర్వజన్మపాపకర్మ - పూడిపోవునా
పుణ్యము పుణ్యమే - పాపము పాపమే
పూర్వజన్మ-కర్మసారమేనా? పుటుకయన్ననూ ॥పుట॥

4. నారదాదులే - మీారజాలరే
నీమాయ నెరుఁగ నే నెంతవాఁడనూ
నిత్యము నీ వేగా - నిన్నేనమ్మితిఁగా
నిశ్చలానందహృదయ! జోహారు! దేవా! జోహారు॥పు॥

18. ("బృందావనమది అందరిదీ" మాదిరి)

ప॥ ఎందాకను నిను వెదకుదునో – నా
కందని పండయిపోయావే ॥ఎందా॥

అ. ప॥ అందున ఇందున ఎందునుగానక
చిందర వందరమై పోయితినే ॥ఎందా॥

1. కొండలలోపల గుహలలోనున్నా
దండము వెంకటరమణా! రా
నాలుకపైఁ దడియూరెను మాధవ
అలుకా నాపై శ్రీరమణా ॥ఎందా॥

2. విషమ పరీక్షల కాగఁగ లేనూ
విషముఁ గ్రోలినఁ గ్రోలుదునూ
దీనులలో అతిదీనుఁడ నేనూ
దీనజనావన శ్రీరమణా ॥ఎందా॥

19. ("సర్వమంగళనామా సీతారామా" మాదిరి)

వెంకటాచలవాసా! వెంకటరమణా! రమణా!
పంకజాసనాదివినుత – రమణా రమణా ॥వెంకటా॥

1. ఒకఁడే దైవంబందురు నిన్నే ఓంకారరూపా
వైకుంఠము దిగివచ్చినావా తండ్రీ! తండ్రీ! ॥వెంకటా॥

2. రెండుకన్నులూ తండ్రీ! నీకు – సూర్య చంద్రులూ
వెలుతురు వెన్నెలనీదయయేగా తండ్రీ! తండ్రీ! ॥వెంక॥

3. మూడులోకములందూ నీవే – ఓ శ్రీనివాసా
శ్రీదేవినిఁ గొనిరాలేదా ఓ తండ్రీ ! తండ్రీ ॥వెంకటా॥

4. నాలుగు వేదములందలి సారం – నీవేగా దేవా
నరులకు ముక్తికలదా? తండ్రీ! తండ్రీ! తండ్రీ ! ॥వెంక॥

5. ఐదక్షరముల 'పంచాక్షరి' నీనామం స్వామీ
అదియే నాజపమంత్రం తంత్రం–తండ్రీ! తండ్రీ !॥వెంక॥

6. ఆరు ఋతువులను శాసింతువుగా – గరుడా వాహనా
అరనిముసము నిను మరువఁగలేనో –తండ్రీ!తండ్రీ॥వెంక॥

7. ఏడుకొండలపైనున్నా – వెంకటేశ్వరా
ఏడ్చువారిని నవ్వించే ఓ – తండ్రీ ! తండ్రీ ! ॥వెంకటా॥

8. ఎనిమిది దిక్కుల నీ తేజంబే పరంజ్యోతితేజా !
నిన్నుఁ జూచే కన్నుల నీయవ – తండ్రీ! తండ్రీ! ॥వెంక॥

9 తొమ్మిది గ్రహములు నీయధీనమే నిశ్చలానందా
తొలగింపవ నాశనిగ్రహము ఓతండ్రీ ! తండ్రీ ! ॥వెంక॥

10. పది యవతారము లెత్తిన ప్రభువా ! వైకుంఠవాసా !
పదివేల వందనములు తండ్రీ! తండ్రీ ! తండ్రీ! ॥వెంకటా॥

**20.** ("దేఖ్ తేరే సంసార్ కీ హాలత్" మాదిరి)

మధురం వెంకటరమణుని నామం
మధురాతి మధురం
మధురం రమణ నామస్మరణ
మధురం రమణనామస్మరణ ॥మధురం॥

1. రత్నసంకుచిత విగ్రహా మరసి
నిరతము నామది నిన్నెదలంతు
కాంచనమణిమయ గరుడవాహనా
ప్రణతు లివియె గొనుమా
మధురం రమణనామస్మరణ మధురం

2. సానందరూపా! సరోజనేత్రా!
శ్రీ వెంకటేశ్వర! శ్రీకరలోలా!
ఓ దేవదేవా! ఓంకారరూపా!
ఏడుకొండల వెంకటరమణ!
పూలరాశితో పూజలొనర్చెదc
గైకొనవా దేవా
మధురం రమణనామస్మరణ
మధురం రమణనామస్మరణ మధురం

3. ముల్లోకముల్ నీ మూర్త్యాత్మకంబే
నా పాపఫలమో నేc గనలేనే
మాతల్లి అలివేలమ్మతోనే
దర్శనమీయవ ఓ దీనరక్షా
నీపాదదాసుcడ ఓ నీలవర్ణా
పాలకడలిశయనా
మధురం రమణనామస్మరణ
మధురం రమణనామస్మరణ మధురం

**21.** ("రావోయి చందమామా" మాదిరి)

నీ పూర్వగాథ వినరా
నీ పాపమెఱిఁగి మనరా — నీపూర్వ

1. బంకమన్నుఁ జేఁబట్టి
బొమ్మనుఁ జేసి నిన్నూ
ఊపిరి పోసే దాతా
నీ పరు వదియే నరుఁడా — నీపూర్వ

2. కీలు కీలునకు అతుకే
కాష్ఠములోఁ బడిపోతే
అతుకులూడి వేర్వేరే
అటుపై బూడిద నరుడా — నీపూర్వ

3. ఎముకలగూడే చట్రం
ఆతుకులజొంత మౌ దేహం
ఏటికి నీ మమకారం
కాటికి పోయే నరుడా — నీపూర్వ

4. వెంకటరమణుని నామం
మరి మరి పలుకర నిత్యం
బింకముతో పనిలేదూ
అరయర ముక్తి నరుడా — నీపూర్వ

**22.** ("మన్ డోలే మేరె తన్ డోలే" మాదిరి)

దయ రాదా ఇఁక దయ రాదా ఓ వెంకటాచలనివాసా
ఇంకెవ్వరితో నే మొరలిదుదు — దయ

1. సదయహృదయ ! రక్షింపలేవా ! – రావా రావబిరాన
మాయలోకం – మాయలలోఁబడ మాటుపలుకవదేలా !

నారదాదులె మాయలలోఁ బడగా నాకా ? ఈపరీక్ష
ఇంకెవ్వరితో నే మొరలిడుదు ? దయ

2. సదాసదా నిను నే భజింతున్ - నాభజన వినవేలా
అంతరంగం అంధాకారం - అజ్ఞానాంధకారం
మరుగేలా ? హరి ! మరుగేలా ? ఓ శరణాగతవత్సలా !
ఇంకెవ్వరితో నే మొరలిడుదూ దయ

3. మరల మరల నే మొరలిడుచున్నా శ్రీరమణాదయరాదా
ఉడుతభక్తియని ఊరకయుంటివ ఉపేక్షా న్యాయంబా
ఉడుతను నిమిరిన రాముఁడ వీవేకాదా ఓ శ్రీరమణా
ఇంకెవ్వరితో నే మొరలిడుదూ దయ

23. ("కల్లకపటం కానివాడా" మాదిరి)

మోక్షద్వారం జేరాలంటే మోహనరూపం జూడాలంటే
ఏడుకొండ లెక్కాలో జీవా ! ఓ జీవా !
శ్రీవెంకటరమణుని చూడాలో జీవా ! ! ఓజీవా! ఏడుకొండ

1. నోటికితాళము వేసివైచి నీ
ఆటపాటలకు స్వస్తిఁజెప్పి నీ
కాలికి బుద్ధిఁజెప్పుకొనుచు నీ
కాలము వ్యర్థము సేయకుండ ఆ ఏడుకొండ

2. సంసారముపై రోసి రోసి
సన్యాసులలో కలసిపోక
భార్య పుత్రులతో నే కలసి
పాటలు పాడుచు భజనలు సేయుచు ఏడుకొండ

3. కోటికి పడగల నెత్తే సిరులు
హంసతూలికలఁ దూగే తనువులు
నూటికి నూరు పాల్లేపోర
ఏటికి ఎదురు ఈతే లేర ఏడుకొండ

4. తెల్లనివన్నీ పాలేయనుచు
నల్లనివన్నీ నీళ్ళేయనుచు
పిల్లలపలుకులు పలుకకు జీవా
పంచాక్షరి నీనోటబలుక గా ఏడుకొండ

5. కామక్రోధాలను కారడవుల
లోభమోహ పైశాచికముల
మదమాత్సర్యములనెడు పులులను
భక్తిగొడ్డలితో ఛేదించుచు ఆ ఏడుకొండ

6. పోటాపోటీ లేటికి నీకు
కూటికి గుడ్డకువచ్చే వానా
చీటికి మాటికి చింతను మునుగక
శ్రీరమణునిఁ గన సాగిరారా ఏడుకొండ

7. పద్మదళంబులఁ జతికిలఁబడివా
బ్రహ్మదేవుఁడవు కాలేవయ్యా
పద్మనాభుఁడౌ వెంకటరమణుని
పాదపద్మముల బడరా పోరా ఏడుకొండ

8. కలలో సిరులనుఁ గన్నులఁ గనినా
కోటీశ్వరుఁడవు కాలేవయ్యా
తులసీపూసల మెడలో దాలిచి
కరములఁ జిడతల భజనను సేయుచు ఏడుకొండ

9. పండరీపురిలో పాండురంగడు
బృందావనిలో బాలకృష్ణుడు
ఏడుకొండలా వెంకటరమణుడు
ఒకడే ఒకడే ఒకడే బాబూ ఏడు

10. చుక్కల నేనే సాధిపించితి నని
గుఱ్ఱపుకదములు ద్రొక్కకు బాబూ
కన్నులకళ్ళెము నోటబెట్టి
గ్రక్కున లాగును వెంకటరమణుడు ఏడు

11. వడ్డీలతో నాకొంప కూలెనని
గడ్డురోజులని కుళ్ళకు లోలో
వడ్డీకాసుల తండ్రి హుండిలో
ఒడ్డర కాణీ అంతే చాలు ఏడు

12. అంతా నాదను అశలేలా?
అంతామెంతో? ఎంతకు ఇంతో?
అంతరంగమున ఆత్మారాముని
అడిగితెలుసుకో సత్యంబేమో ఏడు

13. భక్తతుకారాం తులసీదాసు
ఘోరాకుంభారి భక్తకబీరు
జ్ఞానదేవుల నామదేవుల
భక్తిమార్గమున ముక్తినిబడయు ఏడు

14. పసుపుబట్టలను శుభముగ దాలిచి
పంగనామమును కుదురుగదిద్ది
తులసీమాలను గళమునదాల్చి
"గోవింద గోవింద గోవింద" యంటూ ఏడు

15. తిరుపతి వెంకటరమణునిజూచి
కోరిక లడుగక వేంకటేశ్వరుని
నీవే దిక్కని సాగిలపడరా
సాగిలపడరా సాగిలపడరా ॥ఏడు॥

24. "అంతామోసంరా - బాబూ అంతామోసంరా"

ఏమై పోవాలో ? లోకం ఏమై పోవాలో !
తండ్రీ ! తండ్రీ ! వెంకటరమణా !
ఏమై పోవాలో ! ఇంకేమై పోవాలో ఏమై

1. నీతులు చెప్పేవారికి శిక్షలు
గోతులు తీసేవారికి రోజులు
రాగా పోగా మిగిలిన మనుజులు
చేతా వాతా గాని అనాధలు ఏమై

2. నీమము లేదు నియమము లేదు
దేవుడు లేడూ దెయ్యము లేదు
మేమే ఉన్నామంటారు
సాముకు మించిన గరిడీలు ఏమై

3. ఉపవసించినా ఫలహారములే
సన్యసించినా గంజా యొకటి
ఏపనియైనా పైసాతోనే
పైసాలోనే పరమాత్ముండంటే ఏమై

4. కళ్లుమూసి పడి యున్నామయ్యా
కళ్లువిప్పి తగు జ్ఞానమునిచ్చి
మానవజాతిని నుద్ధరింపరా
తిరుపతి వెంకటరమణా! తండ్రీ ! ఏమై

25. ("పల్లెప పోదాం - పారని చూదాం" మాదిరి)

ప. వెంకటరమణా! వెంకటరమణా! దయానిధే!
'ఓ' యనరాదా దయానిధే!

అ. ప. ఏడుకొండ లెక్కియుంటి
ఇంకెందుంటివో వెంకట

1. మెట్టూ మెట్టూ యెక్కి
గోవింద గోవింద యంటి
అందిందుఁ జూచుచుంటి
ఓస్వామీ! - అదేమో-నినుఁజూడనైతినే వెంకట

2. పాలకడలియందు
పవళించి యుంటివా? దేవా!
శేషాహిపైన నీవు
ఓస్వామీ! స్వామీ!శయనించి యుంటివా! వెంకట

3. ఎన్నోనాళ్ళనుండి
నిన్నే నమ్మినానే
'ఓ' యనవా; శ్రీరమణా!
ఓరిమితోనుంటినే 'ఓ' యనవా? దేవా! వెంకట

26. ("కనీసం ప్రతిమనిషికి" మాదిరి)

ప్రధానం ప్రతిజీవియు
చిత్తశుద్ధి నెట్లైనా బడయాలా?
భక్తి నిలపాలా? హరి నెరుగాలా? ॥ప్రధానం॥

1. ఏ తీర్థాలేగినా - ఏ గంగలో మునిగినా
ఏ దానాలిచ్చి - ఏ ధర్మా లరసినా ప్రధానం

2. ఏ వేదం జదివినా – ఏ పూజలుచేసినా
ఏ నీమము కలిగినా – ఏ నోములు నోచినా ప్రధానం

3. ఐశ్వర్యం నిలిచినా – అర్ధాకలి మిగిలినా
అధికారంకలిగినా – అవమానంబొందినా ప్రధానం

4. 'నా కే'మని నీల్గినా – 'నీ కే'మని ఎగిరినా
ఏదో ఒకనాడైనా – ఈ జ్ఞానం గలగాలా? ప్రధాన

5. ఓ వేదవేద్యుఁడా! – ఓ వెంకటేశ్వరా!
ఓ దీనపోషకా! – ఈ జ్ఞానం బీయవా? ప్రధాన

27. ("శాంతినిగనుమన్నా – నీలో భ్రాంతిని విడుమన్నా" మాదిరి)

ఆశల కంతేదీ? – అన్నా
ఆశలలో బడకురా – ఓ అన్నా ॥ఆశల॥

1. మేడలపైనున్నా – ఆపై
పక్షులెగురుఁ గాదా
ఎగిరే పక్షుల – ఇంపగు స్వేచ్ఛ
ఏదిర? నీ కన్నా – ఓ అన్నా ఆశల

2. పక్షులవలె నున్నా – ఆపై
మెఱపు మెఱయుఁగాదా
మెఱపులలోఁగల తెల్లని కాంతి
ఏదిర? నీకన్నా ఓ అన్నా ఆశల

3. మెఱపుల కాంతిలో – నిలిచి
మెఱసితి వనుకొన్నా
నిండు చందురుని – పండువెన్నెల
ఏదిర? నీకన్నా – ఓ అన్నా ఆశల

4\. చంద్రమండలమునః - నీవే
చేరితి ననుకున్నా
ఆపై పరంజ్యోతి తేజం
బెట్లు చూడగలవో ? - ఓరన్నా ఆశల

5\. ఆ పరంజ్యోతి తేజం
యేడుకొండాలాపై
వెలుగుచున్న దదే - వెంకటరమణుడు
ఆశల విడి కనరా - ఓ అన్నా ఆశల

28\. ("ఓ భావిభారతభాగ్య విధాతలారా" మాదిరి)

ఓ సకలసృష్టిస్థితిలయకారణా !
సకల పాపహారణా !
ఏడుకొండల వెంకటరమణా ! శరణు
కళ్ళుమూసికొని ఒళ్ళు దెలియకే
మళ్ళితి నే నీలోకాన
కుళ్ళి కుళ్లితిని లోలోన - నీ
చల్లనిచూపులె నాయాశ ... ... ... ||కళ్ళు||
పాపాలరొంపిలో బడి భవితవ్యమే యెఱుఁగలేక
నీపాదపద్మముల్ నిలుపగలేక మదిని
పడరానిపాట్లెల్ల పడుచు పడుచు
పశ్చాత్తాపమున శరణుఁజొచ్చితిని
రావా ! రావా ! రాజీవాక్షా
కావవ ! నన్నింక
దేవదేవా ! నీ దాసుఁడనే కద,
కావలేవా ! శ్రీరమణా... ||కళ్ళు||

కామధేనువని కల్పవృక్షమని
నామది నిన్నే నమ్మితిని
సామజవరదా నీటముంచినా
పాలముంచినా నీవేగా...... ||కల్లు||

29. ("అంతా భ్రాంతియేనా జీవితానా వెలుగింతేనా" మాదిరి)

అమ్మా! మాయమ్మా! – ఆ మంగాపురినుంటివా?
అలివేలమ్మా ఏడుకొండల కేల రావమ్మా ||అమ్మా||

1. తిరుమలసంతా – తిరిగితినమ్మా
వరవెంకటరమణుని – అరసితినమ్మా
తండ్రినిఁజూచి – తల్లిని అడిగితి
తండ్రి పలుకఁడు – తల్లీ పలుకవా! అమ్మా

2. వెంకటరమణుని – వీడితి వేలనో!
ఇంకను తనయుల – శంకను బాపవ?
నేడైనా నీకు – దయరాదేలా!
ఏడుకొండల – కేల రావమ్మా అమ్మా

3. వాతాత్మజా – వానరశ్రేష్ఠా
సీతారాముల – దూతవు నీవేగా
శ్రీరమణునితో – శ్రీరమఁజేర్చవ
మారుపల్కవ – మారుతాత్మజా! అ ఁ

4. నీరజనాభా – నీకే దయరాదా
తిరుపతి వెంకటరమణా! రమణా!
అలుక యదేలా? – అదె న్యాయమా?
పలుకదు మాజనని – పలుకవ? నీవైన అమ్మా

## 30. కీర్తన

ఎందునున్నావో వెంకటేశా
ఎందెందు డాగినావో - శ్రీనివాసా ఎందు

1. సందులన్ని తిరిగితిని వెంకటేశా
చందమామ నడిగితిని శ్రీనివాసా ఎందు

2. ఎందెందు వెదకిన వెంకటేశా
ఎందు నీవు కానరావు శ్రీనివాసా ఎందు

3. నిన్నింక వెదకలేను వెంకటేశా
నీరూపు జూపుమయ్య శ్రీనివాసా ఎందు

4. శాంతించి రావయ్య వెంకటేశా
నీ సేవజేతునయ్య శ్రీనివాసా ఎందు

5. నోరెండిపోయెను వెంకటేశా
నిన్నింక పిలువలేను శ్రీనివాసా ఎందు

6. మనసు నిల్వదాయె వెంకటేశా
సంసారబంధనాయె శ్రీనివాసా ఎందు

7. ఎందుకు యీజన్మ వెంకటేశా
నీసేవ ఎరుగనయ్య శ్రీనివాసా ఎందు

8. తుచ్ఛపుజన్మమందు వెంకటేశా
ద్రోసితివేమయ్య శ్రీనివాసా ఎందు

9. మరుజన్మకైనాను వెంకటేశా
మంచిదారి జూపుమయ్య శ్రీనివాసా ఎందు

10. చేసితి పాపములు వెంకటేశా
నీస్మరణ చేయలేదు శ్రీనివాసా ఎందు

11\. కృష్ణపక్షీగ నన్ను వెంకటేశా
పుట్టించుమా తండ్రి శ్రీనివాసా ఎందు
12\. ఆడుచు నే నుందు వెంకటేశా
నీపాటలు పాడుకొందు శ్రీనివాసా ఎందు
13\. కన్నతండ్రి వీవయ్య వెంకటేశా
కాపాడరావయ్య శ్రీనివాసా ఎందు
14\. పాదాలు బట్టితిర వెంకటేశా
పాపాలు బాపుమయ్య శ్రీనివాసా ఎందు
15\. శరణంబు వేడెద వెంకటేశా
శరణార్థి నంటినయ్యా శ్రీనివాసా ఎందు
16\. నీదాసి నేనంటి వెంకటేశా
నిన్నింక మరువనయ్య శ్రీనివాసా ఎందు

## 31\. కీ ర్త న

1\. ఏడుకొండలవాస శ్రీ వెంకటేశ
ఏడ నున్నావు కాపాడ రావు ఏడు
2\. అలివేలునాథ మాపై దయరాద
కరుణాసనాథ కనవే మాబాధ ఏడు
3\. తల్లివి తండ్రివి ధాతవు నీవె
దయగనరావె దర్శనమీవె ఏడు
4\. రత్నకిరీట రత్నాలహస్త
రత్నాభరణ ఓ లక్షాధికారి ఏడు
5\. వడ్డీకాసులదేవ వందనమయ్యా
బిడ్డలమయ్య భేదమెంచకయ్య ఏడు

6. కోటానుకోట్లకు ధాటిగ దాతవు
ఎన్నెన్నో కళలకు నిర్మాతవీవు ఏడు

7. ఏలరావయ్యా ఏమంటినయ్యా
అపరాధినయ్యా కృపజూపుమయ్యా ఏడు

8. వందనమయ్యా అందుకొనుమయ్యా
సందేహమును మాని యిందు రావయ్యా ఏడు

9. అడుగడుగుదండాలు నిడుదుము సామి
పరుగిడి రమ్ము మడుగులొత్తేము ఏడు

10. ఆపదమ్రొక్కులవాడ కాపాడువాడ
మమ్మేలువాడ మాపాలిరేడ ఏడు

11. మాలక్ష్మి యేది ! నీ చింత యేది !
మాకుజూపవేమి ? మాపాపమేమి ? ఏడు

12. మక్కువమీర ప్రక్కనుజేరి
చక్కగ పల్కక ఎక్కడున్నావు ! ఏడు

13. కందర్ప శతకోటి సుందర నిను గనని
పాపాంధులము మమ్ము పాలింపరమ్ము ఏడు

14. మాతోటిగూడి మామధ్య జేరి
నటియింపరాద ఓ నటరాజరాజ ఏడు

15. నల్లనిసామి నామాలసామి
చల్లగ గను సామి నీకూ నమామి ఏడు

16. శ్రీ వెంకటేశ్వర భజనసమాజము
కలకాలమును నీవు కాపాడు సామి ఏడు

**32.** ("రావోయి చందమామ" మాదిరి)

రావోయి వెంకటేశా నే వేడుకొందు మనసారా ॥రావోయి॥

1. కరుణాకరుడని తలచీ
తరచి తరచి నిను పిలచీ
కరములు మోడ్చితినోయా
బిరబిర పరుగున రావో  రావోయి

2. కొండల లోయలనుండీ
దీనుల మొర వినుచుండీ
కదలక మెదలక యుండ
తగదు తగదు ఇక రావో  రావోయి

3. అరమర సేయుట తగదూ
పెరదానను నే కాను
కనుమరుగేలా దేవా
కన్నులబడగా రావో  రావోయి

4. మధురము నీపదస్మరణా
మధురము వెంకటరమణా
మరువకు కరుణాభరణా
మాధవ చేరగ రావో  రావోయి

**33.** ("చెలియ లేదు చెలిమి లేదు" మాదిరి)

జీవ! నీవు జీవితమునకు
ఫలములేదనకూ
వెంకటేశుని వేడుకొనరా
ఫలముఁబొందరా – పరితాపమందకురా ... ... జీవ.

1. సిరియు సంపద కీర్తి లేదని – చింతయే నీకేలా?
బంధు మిత్రులు విందుఃలాభం – క్షణమొఆనందం
వెంకటేశుని నామస్మరణ – వేదసారంబే
నీకదె మోక్షమార్గంబా జీవ.

2. అచటఁగలఁడా ఇచటఁగలడా అనెడుశంక నీకేలా?
సర్వజీవులయందుఁగలడను – జ్ఞానమెరుఁగర జీవా
జీవిజీవిలోనిలచియున్న – చిన్మయాత్ముఁడు శ్రీ
వెంకటేశ్వరుఁ డనుకో ... ... జీవ.

3. కలికాలపు కఠినగతులు – కాలిసంకెళ్ళై
కళ్లుమూసి కాలుసాచిన కదలలేవురా
ఆధారం అసలెలేదుర – అపుడు నీకాధారం
శ్రీరమణుఁడేరా జీవా ... ... జీవ.

**34.** ("ఏమేరీ దిల్ కహీం ఔర్ చల్" మాదిరి)

మౌనమా? ఓ వెంకటేశ్వరా
పిలచినా పలుకవే? అలుకయా?
న్యాయమా? దోషినా? దేవా!
ముసాఫ్ర మహాంతుతో పల్కవా? మౌనమా

1. స్థిరముగ న్యాయస్థానంబునా
అరయ సాక్ష్యంబు పల్కలేదా !
మరల భక్తులతో నేడు పలుకవా ? మానమా

2. మము గన్నతల్లి తాయారూ
మము గన్నతండ్రివి నీవెగా
నీకన్న దిక్కెవరు తండ్రీ ! మానమా

3. మున్ను వైకుంఠనీము బాసినా
ని న్నేడుకొండలపైఁ గంటిమిా
నిన్నిపు డెందుఁ జూతుఁ బల్కవా ? మానమా

4. పలుక రాదను దీక్షఁబూనినా
నిలిచి చే సంజ్ఞనైనా జేయవా ?
కలత బాసియుందు మాధవా ! మానమా

35. ("రమయా వస్తావయా రమయ్యా వస్తావయా" అనుమాదిరి)

గోవింద గోవిందా – గోవింద గోవిందా
ఈ కొండా ? ఆకొండా ? ఏ కొండనున్నావో॥గోవిం॥

1. బాటసారీ – ఓహో – బాటసారీ
ఏడుకొండల ప్రభునిఁ జూచినావా ?
ఇదేనా ! బాట బాబూ – ఇటేనా ! నీవు బాబూ
ఈకొండా? ఆకొండా! – ఏకొండనున్నాడో॥గోవింద॥

2. ఈ దారిలో వంపులానందము
అహా ! శేషాహితోక యేమొ ఈ వంపులు
తోక నెగఁబ్రాకినా - తలనుఁజేరలేనా ?
శేషాహిపై నేగా - శయనించు నాశౌరి గోవింద

3. సారిపెట్టా ? ఇది సారిపెట్టా ?
ఇది మాఅమ్మ అలివేలు సారెపెట్టా ?
హనుమా నీవేనయా ? జనని లేదా యిట ?
మనతల్లి రాలేదా ? మనతండ్రియేమనియె? గోవింద

4. శ్రీనివాసా ! ఓ - వెంకటేశా !
ఓహో ! నీరెండపూడ నీ దేవాలయం
కొండల నెక్కానయా ! దండను జేరానయా !
పండెను నాపంట - పండుగ నాకింక గోవింద

5. ఏడుకొండలా వెంకటేశా !
నినుఁ గన్నారఁ గన్నాను ధన్యుండనే
ఇదె నా వందనము - ఇదె నా బంధనము
ఇదె నా కానందం - ఇదె నా సాష్టాంగం గోవింద

36. ("చందామామ చోర్ హై" మాదిరి)

ఓటికుండ దేహం
దీటువారి మోసం
నీటి బుడగ ప్రాణం
కట్టకడకు శూన్యం ఓటికుండ

1. శూన్యంలోనే పుట్టి
కొన్నాళ్ళు పెరిగి
శూన్యంబయ్యే ప్రళయంబందు
శూన్యం కావా జీవా ఓటికుండ

2. నోటిమాట గాలే
నీచుట్టు ధూళే
గాలి ధూళులుం గట్టే మేడలు
కావా? ఆశలు జీవా! ఓటికుండ

3. ఎందు కంత రోషం
ఏమంత వేషం
ఏమౌతావో రేపో మాపో
ఎఱిగి బ్రతుకవె జీవా! ఓటికుండ

4. కోటివిద్య లెల్ల
పొట్టకూటి కొరకే
ఏడుకొండల వెంకటరమణుని
భజన సేయవె జీవా! ఓటికుండ

5. కొండల పైన సుధలు
సుధలు పోసే దాత
దాతల కెల్ల దాత రమణుండు
వేడుకొనవె జీవా! ఓటికుండ

6. వడ్డీకాసుల తండ్రీ !
బిడ్డల నేలే బాబా !
తెక్కలు లేని పక్షులమయ్యా
దిక్కిక నీవే దేవా ! ఓటికుండ

37. ("బలే తాత మన బాపూజీ" మాదిరి.)

ఉయ్యా, లుయ్యా, లుయ్యాలా
ఊయెల లూగే దేవరయ్యా !
వేయి పడగల పాన్పుపైనా
బవళించే శ్రీరమణయ్యా ఉయ్యా

1. కొండల పైనా ఉయ్యాలా !
వెండి గొలుసుల ఉయ్యాలా !
బ్రహ్మోత్సవముల ఉయ్యాలా !
బ్రహ్మానందమె ఉయ్యాలా ! ఉయ్యా

2. అయ్య బ్రహ్మయ్యకు అయ్యవు నీవే
అమ్మ అమ్మకు అమ్మవు నీవే
బిడ్డకు బిడ్డవు మను న్ననసూయకు
బిడ్డగ నూపె నిను శౌరీ ! ఉయ్యా

3. ఎండమావు లీ సిరులన్నియును
ఎండిన నోళ్ళే మా వన్నియును
కరుణావర్షం కురియగ నీవ ?
హరి నారాయణ శ్రీరమణా ! ఉయ్యా

4. సుడిగాలులలో వడగాడ్పులలో
సుడిగుండాల నడచే నావలో
ఊగులాడుచూ నున్నామయ్యా
మాగతి నీవే శ్రీరమణా ఉయ్యా

5. అరిషడ్వర్గంబను కత్తెరలో
నరుకుడుఁ బడియే నరులము బాబా !
కరివరదా ! మా మొరలను వినవా
బరువా బిడ్డలు తండ్రీ నీకు ఉయ్యా

6. బ్రహ్మాండం నీ తొట్టయ్యా
బ్రహ్మపలుకులే జోలయ్యా
మాయానిద్రయె నీదయ్యా
జయజయ వెంకట రమణయ్యా ఉయ్యా

38 (ప్రేమకోసమై వలలోపడెనే పాపం పసివాడు మాదిరి)

గరుడవాహనారూఢుఁడవై ఆ
తిరుమలవీధులలో తండ్రీ
ఊఁరేగితివాహే — గరుడ

1. హారహీరమణి హారములూఁగ
నవరత్నాల కాంతులు వెలుఁగ
హారతుఁజను గొను వెంకటరమణా
మరపురాదు నీ సుందరరూపం — గరుడ

2. నీలమేఘములు పైఁపైఁ అమర
మేళతాళములు భువిపై మ్రోఁగ
మెఱపు మెఱయు నీ మోహనరూపం
మరపురాదు ఓ వెంకటరమణా — గరుడ

3. భక్తుల భజనలు పరిఢవిల్లగా
ముక్తిమార్గమే మనసున నిలిపి
అరసితి నిన్నే వెంకటరమణా
మరపురాదు నీ మంగళరూపం — గరుడ

4. కలిమిలేములని కలలనియెంచి
నిలిపితి మనసున నిన్నే తండ్రీ
కలనైనను నీ దివ్యతేజమే
కనులకు జూపుము వెంకటరమణా — గరుడ

**39.** (ఓ...ఓహో మేఘమాలా నీలాలమేఘమాలా మాదిరి)

ఇంతాజాలిలేదా - రవ్వంతా జాలిలేదా
పంతమ నాపైనా వెంకటగిరిరమణా ఇంతా

ఓ పడ్డీకాసులవాతండ్రీ - నీ బిడ్డనయ్యా ఓ తండ్రీ
మాటలాడే మనసులేదా - మాటలాడే మనసులేదా
మనసు నీపైనా నిలిపియేయున్నా
పంతమ నాపైనా వెంకటగిరిరమణా ఇంతా

నిన్నుజేరే మార్గమేదో తెలియలేకుంటి
నిన్నుజేరే మార్గమేదో తెలియలేకుంటి ప్రభో -
తెలియలేకుంటి
మాటలాడే మనసులేదా?-మాటలాడేమనసులేదా ?
మనసు నీపైనా నిలిపియేయున్న
పంతమ నాపైన వెంకటగిరిరమణా ఇంతా

ఏడుకొండలపయిన దారి ఎఱుగలేకుంటి
నేనెఱుగలేకుంటి
మాటలాడేమనసులేదా-మాటలాడేమనసులేదా
మనసు నీపైన నిలిపియేయున్నా
పంతమ నాపైనా వెంకటగిరిరమణా ఇంతా

40. (చల్లనిరాజా ఓ చందమామా మాదిరి)

ఎందులకోయీ తాపత్రయంబు
జీవులకయ్యో తెలియూదు
ఈలోకమంతా ఈమాయ నిండె ఎందుల

1. పరమార్థము మదిలోన జింతింపరు
పరమాత్ముని దర్శింప యత్నింపరు
ఇది నాదేయసి - నాకు నేనేనని
ఈ ఆశాలపాశాము మెడజుట్టుకొందురు ఎందుల

2. ఈ మాయల తెర కవల ఏమున్నదో
మోహబంధాల ద్రుంచేది ఏఖడ్గమో
నాకు జూపింపవా! నన్ను కరుణింపవా ?
ఓ వెంకటాచలవాస - ఓ వెంకటేశా ఎందుల

3. మము శిక్షింప రక్షింప దక్షుండవు
వలపక్షంబుఁ జూపని మాతండ్రివి
దీనరక్షామణీ భక్తచింతామణీ
నే దీనుఁడ బ్రోవవ మోక్షప్రదాతా ఎందుల

**41.** ("దిల్ మె పుకారో ఆజా" మాదిరి)

ఓ అమ్మా! అలివేలమ్మా!
ఏమో ఆ మాయ తెలియదమ్మా!
నీ పతి హృన్మందిరంబు
భృగుముని తన్నెనా! తల్లి! ఓ అమ్మా

1. దూరమైపోతివా! నీ పతిని బాసియే హరిహరీ,
హరిహరీ, హరిహరీ
లోకాలేలేటి తల్లి!
నీకే ఈ విధియా తల్లి
ఇంక నరులకు ఏ విధి! రక్ష!
నీ పతి హృన్మందిరంబు
భృగుముని తన్నెనా? తల్లి ఓ అమ్మా

2. తల్లికై వగవమా? తండ్రికై వగవమా? కటకటా!
కటకటా! కటకటా!
ఏడూ కొండల తండ్రి
మంగాపురిలో తల్లి
మరి తనయుల కెట్లిక శాం
నీ పతి హృన్మందిరంబు
భృగుముని తన్నెనా? తల్లి ఓ అమ్మా

3. మాయలోమునింగి యా - మహాఋషి భృగుమునీ
మఱచెనో ఇహమనీ, పరమనీ

ఆ యపరాధంబు సైచి
మాయల తెరందీసి తల్లి
ఇంక ఏడుకొండాలం జేరి
నీ పతి వ్యాసమందిరమున
కాపుర ముండుమో తల్లి ఓ అమ్మా

## 42. ద శా వ తా ర ము లు

("దేఖ్ తేరే సంసార్ కి హాలత్" మాదిరి)

దశావతారా! దర్శనమీయవా - వెంకటగిరిరమణా
మృదులచరణ - శుభంకరణా
కరుణాభరణా - శ్రీరమణా దశావ.

1. వేదములనుగొని - ఉదధిని దాగ
దైత్యునిద్రుంచి - ధాతను బ్రోచిన
ధర్మమూర్తివో - హరివేకావా మత్స్యావతారా!
మృదులచరణ - శుభంకరణా
కరుణాభరణా - శ్రీరమణా దశావ.

2. ఓ నీలవర్ణా! - నీరజనేత్రా!
పాలకడలినిం - జిలికెడు వేళ
మందరగిరి నీ మూంపున మోసిన కూర్మావతారా!
మృదులచరణా - శుభంకరణా
కరుణాభరణా - శ్రీ రమణా దశావ.

7. తండ్రిమాటపై - దండకఁజేరి
దుష్టులద్రుంచి - శిష్టులఁబ్రోచీ
రావణ కుంభకర్ణులఁగూల్చిన రామావతారా !
మృదులచరణ - శుభంకరణా
కరుణాభరణా - శ్రీరమణా దశావ

8. వేణూరవమును - విశ్వమునింపి
బాలలీలలను - ప్రణుతినిగాంచి
శిశుపాల దంతవక్త్రులఁ ద్రుంచిన కృష్ణావతారా !
మృదులచరణ శుభంకరణా
కరుణాభరణా - శ్రీరమణా దశావ

9 అజ్ఞానాంబుధి సంతలో దాట
సుజ్ఞానపు తెప్ప సులువుగజూపి
ధరణీతలమున - ధర్మమునిలిపిన బుద్ధావతారా !
మృదులచరణ - శుభంకరణా
కరుణాభరణా - శ్రీరమణా దశావ

10. అహంభావమే - అధిక ప్రవాహం
సుహృదయులకు - చుక్కానెదురు
తురగవాహనా - త్వరితమురావా ! కలికావతారా !
మృదులచరణ - శుభంకరణా
కరుణాభరణా - శ్రీరమణా దశావ

43. (అకుతు పాడుచు పనిచేస్తుంటే మాదిరి)

ప॥ కన్నులు గ్రుడ్డివి కాకుంటేను - కన్నతండ్రిని చూడండి
అన్నలార ! ఈ మాయ జలధిలో మునిగే దెందుకూ
తుదకూ ఫలమే మున్నది కన్నులు

చ ర ణ ము లు

1. ఏడుకొండల కూటమిపైన - వెంకటరమణుని ఆలయముండీ
ఆలయమందున గర్భగుడిలో - మూలవిరాట్టునిఁ
జూడండీ కన్నులు

2. నవరత్నాల మణిమయ కాంతుల - తళతళలాడే
హ_స్తము మెరయ
హేమకిరీటము కాంతులీన - నిలిచే మూ_ర్తిని
చూడండీ కన్నులు

3. వేడువారిని కాదనలేని - కరుణాహృదయుఁడు
వెంకటేశ్వరుఁడు
హరి, నారాయణ, గోవిందాయని - వరదుని వేడి
చూడండి కన్నులు

4. వడ్డీకాసులతండ్రీ ! తండ్రీ ! - ఆపదమ్రొక్కుల
బాబూ బాబూ
ఏడుకొండలా వెంకటరమణా ! గోవింద ! గోవింద !
గోవిందా ! కన్నులు

44. (పైలా పైలా పచ్చీసు మాదిరి)

ప॥ బంగరు పూతల గోపురం - గోపుర మతీకోమలం
కోమలమైన గోపురమంటే - విమానమండీ
చూడండీ బంగరు

1. గాలివిమానంకాదు - శిల్పవిమానం బాబు!
విమానమందున - వెలసినప్రభువు ఏడుకొండలస్వామి
బంగరు

2. వడ్డీకాసుల బాబు! - ఆపదమ్రొక్కుల తండ్రీ!
ఏడుకొండలా వెంకటరమణుని - చూచి వద్దాం రండీ
బంగరు

3. ఎంతచూచినా ఇంతే - ఈతకు మించిన లోతే
మోహజలధిలో మునుంగకమునుపే - ఏడుకొండలూ
ఎక్కండీ బంగరు

4. అన్నల్లారా! లేవండి - కరములు జోడించండి
కేశవ, హరి, నారాయణ, మాధవ, గోవిందా
యనుకోండీ బంగరు

45. (కోడెకారు చిన్నవాడా ! మాదిరి)

1. రత్నఖచిత హస్తంవాడా - రత్నహారాలూనువాడా
పసిడికొండా వదలివచ్చావా ? - వైకుంఠావాసా !
రాళ్లకొండల దాగియున్నావా ? - ఓ వెంకటరమణా
రాళ్లకొండల దాగియున్నావా ? రత్న

2. కృష్ణదాటి, పెన్నదాటి, కొండగుట్ట లెన్నోదాటి
ఏడుకొండ లెక్కియున్నామే ! - ఓ వెంకటరమణా
మాటమాని మౌనమూనావా ? ఓ వెంకటరమణా
మాటమాని మౌనమూనావా ? రత్న

3. అమ్మ నీపై అలిగియుందో ? - అమ్మపై నీవలిగినావో ?
అమ్మ నిందు జూడమైతిమే - ఓ తండ్రీ ! తండ్రీ !
బిడ్డలంతా ఏమికావాలో ? - ఓ తల్లీ ! తల్లీ !
బిడ్డలంతా ఏమికావాలో ? రత్న

4 కన్నుమూసి, నిన్నుదలచి, - కరములెత్తి మ్రొక్కుచుంటి
కరములంటీ లేవదీస్తావో ? - ఓ వెంకటరమణా !
కాలదన్ని కూలదోస్తావో ? - ఓ దేవదేవా !
దిక్కునీవే దీనరక్షకా ! రత్న

5. చాటపర్రు పురమువీడి - చేరినా మీ కొండపైనా
వెంకటేశ్వర భజనసమాజం ! - ఓ వెంకటరమణా !
చేరదీసి మమ్ముఁ బ్రోవవా - ఓ వెంకటరమణా !
చేరదీసి మమ్ముఁ బ్రోవవా రత్న

46. (ఆకాశవీధిలో - అందాల జాబిలి మాదిరి)

ప. నీలాల నల్పుపై - నామాల తెల్పుపై
రత్నకిరీటముఁ దాల్చి రంజిల్లుచుంటివా ?
ఓ వెంకటేశ్వరా నీలాల

1. ఆకాశరాజునకు - అల్లుఁడవైనా - ఆనాటిశోభ
పే నాటి మాటోగాని - ఈనాటిశోభ - కన్నులఁ జూచి
ఆనందమంది యిందు చిందులుద్రొక్కుదూ
ఓ వెంకటేశ్వరా నీలాల

2. పద్మావతి పాణిఁబట్టి - సోదెమ్మపల్కు - సోదేమొ ! కాని
కనులారనిన్నుఁజూచి - మనసారనమ్మి - మసలుదునిందు
సోదేమొ చెప్పరావ ! విందును వీనుల - చిందులద్రొక్కుదు
నీలాల

3. బ్రహ్మాది దేవతల - బ్రహ్మోత్సవాల - బలమేమొ కాని
ఏటేట సంబరంబు - ఏడుకొండాల - బ్రహ్మోత్సవాలు
నన్నేమొ నేనెమరచి - చిందులుద్రొక్కుదు
ఓ వెంకటేశ్వరా నీలాల

47. (లాహిరి లాహిరి మాదిరి)

ప. మోహన మురళీగానములో - నీవే జగములు
ముంచితివే ! కృష్ణుఁడవై - శ్రీరమణా మోహన

1. నేఁడా మోహన కృష్ణవిభుఁడవై
ఆలివేలమ్మా ! రాధయొగా !
ఏడుకొండలా వేణూనాదము
మ్రోగఁజేయు వా శ్రీరమణా మోహన

2. గానసుధలు నేఁ తనివిఁదీరఁగా
గ్రోలుచునుండే లాలనలో
పరవశమున నీ సుందరరూపము
గాంచి తరించెద శ్రీరమణా మోహన

3. పోనీ! సీతారామ విభుఁడవై
అలివేలమ్మ! సీతయెగా
వెంకటగిరి నీ చిత్రకూటముగ
విహరింపవ ఓ శ్రీరమణా మోహన

4. పాదుకలను ఆ భరతుఁడు మును తా -
శిరమునఁ దాల్చియె గొని చనినా
పరమభక్తితో నీ పదరేణువె
శిరమున దాల్చెద శ్రీరమణా మోహన

48. ("పిలువకురా! అలుగకురా" మాదిరి)

ప. అలిగితివా? అలసితివా? పిలచిన పలుకవు శ్రీరమణా!
మరచితివా నను ఓ స్వామీ అ ||అలిగితివా||

1. జలకములాడు సమయమొ? ఏమో?
తెలియక నిన్నూ పిలుతును తండ్రీ!
నామము దిద్దునో నీ అలివేలు
సమయము కాదో? ఏమొ? సైరింపుముతండ్రీ! అలి

2. ఇడుముల కడలిని ఈదుచునుంటి
ఘడియకు ఏమొ? తెలియదు బాబా!
బుడ బుడ మని నే మునఁగక మున్నే
తడయక నన్నేరీతిఁ భావింతువో దేవా! అలి

3. కరిమొరవిని ఓ కరుణాసింధూ !
పరుగున రావా ? మకరిని ద్రుంపా
మకరియె నాకని కరినే నేను
రయమున నన్నీనాడు రక్షింపవ స్వామీ అలి

49. ("అమ్మను చూడాలనిఉంది" మాదిరి)

ప. ఏదో ఒకదారి తండ్రీ! లేదా ఇక నాకు
తలవ్రాలు చెఱుపంగ దాతకైనను వీలుకాదేమో
ఏమొ ? వీలుకాదేమో ఏదో

1. దారులుకొట్టలేదా ? – ఆనాడు వాల్మీకైనా
రామ ! రామ ! రామ ! – రామాయంటే–
పాపాలన్నీ పోవా !
మనసార నిన్నే నమ్మినాను–శ్రీవెంకటరమణా! ఏదో

2. అమ్మా ! అలివేలమ్మా ! మా అమ్మవెగాఓతల్లీ !
తండ్రితో పలుకభయమె – నీ చాటున నుంటానమ్మా
తండ్రితో నామాట చెప్పు – కాదనఁబోకమ్మా ఏదో

3. ఆ యముడంటే హడలే – ఆయమలోకం దిగులే
యమకింకరులకు నన్నుతండ్రి–ఒప్పజెప్పబోకు
శివలింగ మంటూబెట్టుకొన్న –
మార్కండేయుఁడులేడా ఏదో

4. దక్షిణహస్తంజూపి–నీపాదం బట్టితి తండ్రీ !
నీవామహస్తంజూపేరక్ష–నాకులేదా తండ్రీ!
నే పాపినైనను నీకుబిడ్డను గాకపోతానా ఏదో

**50.** ("ఈనాటి ఈ హాయి మాదిరి")

ప. గోవుల కాశావా ఓ వెంకటగిరి రమణా !

1. బాలుఁడవై కృష్ణబాలుఁడవై - ఆ లీలావినోదాల
మెక్కావట ! చలిది మెక్కావట! -
దదిభాండముల కడ్డు తగిలావట ! గోవుల

2. ప్రింగావట వెన్న ప్రింగావట - ఆ రేపల్లెవాడలో
అందావట ! ఎవరి కందావట! -
అదుగదుగో ! అదుగదుగో యందూరట గోవుల

3. తిన్నావట ! మన్ను తిన్నావట !- ఆయశోద దండింపా
తెరచావట ! నోరు తెరచావట ! -
బ్రహ్మాండముల జాడ చూపావట ! గోవుల

4. ఎగిరావట- పై కెగిరావట- ఆ కృష్ణాష్టమినాడూ
కొట్టావట ! - ఉట్టికొట్టావట ! -
చకచకలు పకపకలు సాగాయట గోవుల

5. ఎక్కావట ! చెట్టులెక్కావట ! - ఆచీరెల దొంగవై
మొక్కాలట ! - గోపి మొక్కాలట ! -
మానాభిమానాలు పోవాఁట ! గోవుల

6. పాదాల గజ్జెలు ఘల్లుఘల్లుమన - బృందావనసీమ
మోహన మురళీ గానాలహరిలో -
గోపాంగనామణుల ముంచావట గోవుల

7. దూకావట! యమున దూకావట!- ఆ కాళింగఫణిపైనా
ఆడావట ! నాట్యమాడావట ! -
కాళింగమర్దన జేశావట ! గోవుల

8. ఎత్తావట ! - వేలనెత్తావట ! - ఆ గోవర్ధనాగిరిని
గోపాల బాలుర కాపాడినావట -
గోవింద ! గోవింద ? గోవిందా ! గోవుల

## 51. (లాహిరి లాహిరి మాదిరి)

ప. హరి మధు సూదన గోవిందా! -
పురాణపురుషా గోవిందా !
గోవిందా! హరి గోవిందా! హరి

1. శంఖు చక్ర గదాధారివై - చతుర్బాహులు విలసిల్లా
శేషశాయివై శయనించే- ఓ -
వెంకటరమణా ! గోవిందా ! హరి

2. హృదయ పీఠిపై- నిలిచేతల్లీ - కురిపించే చిఋనవ్వులలో
వెన్నెలకాసే విశాలవక్షా ! గోవిందా !
హరి గోవిందా ! హరి

3. భక్తుల మొరలు వినినయంతనే -
గరుడవాహనారూఢుడవై
కదలి వచ్చి యా భక్తులంబ్రోచే -
భక్తవత్సలా ! గోవిందా ! హరి

52. (నీ వుండెదా కొండపై మాదిరి)

ప. నీ కెందు కా కోపము - శ్రీరమణా ! -
ఎందాక ? ఈ పరీక్ష
ఇన్నాళ్లు శిక్షించినా - ఇకనైన రక్షింపవా ... నీకెందు

1. నా జీవితాన వెలుగు లేన లేదా ?
గాఢాంధకారం బిక పోన పోదా ?
నీ నామభజన - సదా జేతుకాదా -
నన్నేల రక్షింపవా ఓ దేవా నీకెందు

2. సంసారవృక్ష - మది పెంచిపెంచి -
పుత్రపుత్రికా ఫలముల నిచ్చి
నారు పోసిన తండ్రి నీరేల పోయవా ? -
కారుణ్యామృత సాంద్రా ! ఓ తండ్రి ? నీకెందు

3. కంద మూలములను దిని కారడవుల -
అఘోరతపము నే జేయలేక
నీ యేడు కొండలపై నిన్ను జేరి -
దర్శించి తనియుదునే ఓ స్వామీ నీకెందు

4. ఆ దండకమండల ధారులకేనా ? -
నీ దర్శన భాగ్యం వెంకటరమణా
నీ పాదమె నా కమండలము -
ఈ దండమె నా దండము ఓ తండ్రి నీకెందు

53. (కలవారి స్వార్థం - నిరుపేద దుఃఖం మాదిరి)

ప॥ తులలేని భాగ్యం - వెలలేనిమూల్యం
హరిపాదమేరా ఓ అన్నా తులలేని

1. భూలోక భోగం మూణ్ణాల ముచ్చటం
వలదింక వలదూ పోదాముర
అసలైన భాగ్యం - అరుదైన మూల్యం
ఆ యేడుకొండల పైనున్నదే తులలేని

2. ఆకొండమెట్లు - లోకొక్కటెక్కి
పై కొండపైకి జేరు - కొందాముర
అందున్న భాగ్యం - అందున్న మూల్యం
శ్రీ వెంకటాచల వాసుడేరా తులలేని

3. కోటీశ్వరుండే మనతండ్రి అన్నా !
కుక్షింభరత్వము మనకేలరా ?
శతకోటిభాను సమతేజుడౌను
మనతండ్రిని జేరు కొందాముర తులలేని

4. ఆతండ్రిపాదం ఆనందదీపం
అజ్ఞానమును చీల్చి - చెండాడుర
ఈ మొండిజీవి - ఏనాటికైనా
ఆ తండ్రి పాదాలు - పట్టాలిరా. తులలేని

54. (పెనుచీకటాయెలోకం మాదిరి)

ప॥ వినవైతి ! వేణుగానం - కనని నీ ముఖారవిందం
గీతా మృతానందం - మురళీనినాదం వినవై

1. ఓ వెంకటాచలవాసా! నావంకఁ జూడవేలా?
గోపాల బాలుడావు – నీవనియె విన్నానులే!
మురళీ గానలోలా! మురళినూదరాదా!
విన్నాను కథలెన్నో – వినలేదు మురళి     విననైతి

2. నీ యేడుకొండలపైనా – గోగర్భ సీమయేలా?
గోవూల గిట్టలేలా? గోపాలబాలుఁడవే
ఒకసారి పాడరాదా! ఒకపాట పాడరాదా!
మురళీ గానం – వినని బ్రతుకు బ్రతుకా.     విననైతి

55. (నీవని నేనని తలచితిరా మాదిరి)

ప. క్షీరమె కరువైపోయెనహో – క్షీరసాగర శయనహరీ!
క్షీరోదధిని చిలికినవేళ – సుధలనుపంచిన ఓ దేవా     క్షీరమె

1. శ్రీసతిఁబాసి – శ్రీనివాస! శేషాద్రిపైఁ జేరిననాడు
క్షీరమె కరువైపోయెనహో     క్షీరమె

2. శంకరుఁడే యొక లేగదూడగా
గోవై బ్రహ్మ క్షీరమువిడువ
గోక్షీరమునే గ్రోలితివా!     క్షీరమె

3. గోక్షీరమునే గ్రోలుటవలన
గొడ్డలిదెబ్బకు గురియైనావా!
కారెన! రక్తము కాలువలై     క్షీరమె

4. కలికాలమున నరులను బ్రోవ
ఏడుకొండల నిలుచుటకొరకై
నాటకమాగతి ఆడితివా!     క్షీరమె

56. (జరసాస్మైతో ఆవో చెలియా మాదిరి)

ప. అయ్యో పాపాంధుల్ రాళ్లైనారా! ఏడు
కొండలపై రాళ్లైరా
నీ భక్తులు నిన్ను జేరారా! నవరత్నాలై
నీ హారాలలో అయ్యొ

1. నాగతియేమో? నావిధియేమో! -
విధి విధానమేమొ? గా!
ఓ దయామయ! గతి నీవెనయా -
నను కరుణింపవా? ఓ శ్రీరమణా!
కలుషాంధూలురాళ్లైయైన - ఆరాళ్లల్లోనైన
లేకుందువా!
మును భక్త ప్రహ్లాదుడో తండ్రీ! -
నిను ఉక్కుస్తంభానఁ జూపింపడా! అయ్యొ

2. రాయేమైనా రత్నంబైనా -
నీ చెంతనేపడియుంటాను
నిన్నేసదా - మదినమ్మితిని నను
దయఁజూడవా ఓ శ్రీరమణా!
ధనధాన్యాలు కోర - ప్రభువా!
మడిమాన్యాలనైన నే కోరనూ!
నీ పాదాంబురుహములపైన - నేనొక
తుమ్మెదనైనా సరే అయ్యొ

57. (బుద్ధాచ్చె నా నీకు మనసా పాదిరి)

ప. విసుకె త్తదా జీవహంసా ! నీకు –
విసుకె త్తదా రాజహంసా !

అ. ప. ఎన్నిలక్షల జన్మలెత్తావో ! నీ విందు –
ఇంకెన్ని జన్మలు ఎత్తాలో నీవింక విసుకె త్తదా

1. కలశపాథోరాశి కన్నతల్లి లక్ష్మి –
ఘనమైన పాదాల నాశ్రయించూ నీవు
ఈ మట్టికాయమే గట్టుగాఁగలయట్టి – నాచు
కోనేటిలో మునిగి తేలూతావు విసుకె త్తదా

2. పద్మాసనాసీనుఁడైనట్టి యాబ్రహ్మ –
పఠియించు వేదాలసారమెరిగిన నీవు
ఈ తోలుబొమ్మల తైతక్కలాడించి – బ్రహ్మ
రంధ్రముదాటి పోతావు వస్తావు విసుకె త్తదా

3. క్షీరనీరన్యాయమెరుఁగనేర్చిన నీవు –
పాలసంద్రములోని పాలుత్రాగఁగ లోక
పాపభూయిష్ఠమౌ – పాపిష్ఠినరజన్మ – పసరు
కోనేటిలో నీళ్ళనములుతావు విసుకె త్తదా

4. స్వర్గముండేతావు మరచిపోయీయుంటె –
ఆ యేడుకొండలనెక్కి చూచావంటె
శ్రీవెంకటాచలవాసుఁడై విలసిల్లు – దేవదేవుని
పాద పద్మములుదొరకునే విసుకె త్తదా

58. (బలువన్నెల చిన్నెలదానా మాదిరి)

ప. ఒహో వడ్డికాసులబాబు - హుండీసొమ్ములదొర -
కొండాలరాజా ! వెంకటగిరిపైన - ఒహోహో -
వెలసితివాస్వామీ. ఒహోవడ్డికాసుల

1. ఏగుహాలో మునుకవులకహో - నీ మంగళరూపము
జూపితివో ! ఆగుహాలోనే ఆదేజ్యోతితో - వెలుగుల
నింపావా ! ఓతండ్రి !
దరిశనమీయవా ! - దశావతారుడా ఒహోవడ్డీ

2. పిలచితినే! నిను వెదకితినే ! కనుదమ్ములనశ్రులు రాల్చితినే!
అలసితినే నో వెంకటరమణా ! అలుకా ? నాపైన
ఓతండ్రి ! దరిశనమీయవ ! దయామయ రావేల ?
ఒహోవడ్డీ

59. (తెలియని ఆనందం మాదిరి)

ప. ఎవరటు దిద్దిరో - స్వామీ ! - ముఖమున తిరునామం
బీబీనాంచారో అలివేలో - ఎవరో - ఎవరటు

1. కరుణారసమూ - ఒలికే కనుల
మరుగున నుంచే నీ తిరునామం
కనులను గాంచక నేనెటులుందూ - స్వామీ ! ఎవరటు

2. అమ్మా ! అమ్మా ! నాంచారమ్మా !
అమ్మా ! అమ్మా ! అలివేలమ్మా !
జనకుని కనులను జూపరనాకు ఆహో ఎవరటు

3. కలివిజృంభణ కనుల నరయ
దలపవో మనసున వెంకటరమణా !
కలికివైనీవు రావదియేమో ! తండ్రీ ఎవరటు

30. (చాటేల ఓ చందమామా! మాదిరి)

ప॥ ఓ ఏడుకొండలవాసా – ఇక నాకున్నదొక్కటె ఆశ
అది నీపాదమే దీనపోషా ఓ ఏడుకొండలవాసా

1. తప్పాను ధర్మములెన్నియొ –
మరి – చేశాను పాపములెన్నియో
నీ పాదమె నాకికరక్ష –
అయె పూనకు నాపైకక్ష ఓ ఏడుకొండలవాసా

2. ఎక్కాను కొండలనంతలో –
మరి – మునిగాను నీ కోనేటిలో
నే పొందితి పశ్చాత్తాపము –
మనసారగ మ్రొక్కితి నీకు ఓ ఏడుకొండలవాసా

3. ఒకచేయి కటితలి నుంపవా? –
నీ వొక చేతపాదము జూపవా?
ఆ పాదమె బట్టితి కాదా –
నను కావఁగ రావా? దేవా! ఓ ఏడుకొండలవాసా

4. పలుకైననాతోఁ బలుకవా? –
క్రీగంటానైనా జూడవా?
నీ నామమె నా జపతపము –
నీ కీర్తనమే నా భజనా ఓ ఏడుకొండలవాసా

61. ("బృందావన మది అందరిదీ" మాదిరి)

ప॥ మంగళమో శ్రీ - వెంకటరమణా
మంగళమయ్యా శ్రీరమణా ॥మంగళ॥

అ. ప. ఏడుకొండలా వెంకటరమణా
వేడుకొందు నిన్ననవరత మిదె ॥మంగళ॥

చ॥ పరమపదము నీ పాదయుగళమని
నిరతము నామది - నిలిపితినయ్యా
కరివరదా నా - మొరలను విని, నీ
దరికి జేర్చుకో - కరుణాకర ఇదె ॥మంగళ॥

62. ("ఆయీ - ఆయీ - రాత్ సుహానీ" మాదిరి)

1. లాలీ! లాలీ! - వెంకటరమణా!
లీలా విలోలా! విరాళా! - వెంకటాచలవాసా!

2. వైకుంఠావాసా! - వారిజనాభా!
ఏడుకొండల నివాసా! - శ్రీవెంకటేశా!
ఆనందదాయక! అధినాయక!
అలివేలు ప్రాణప్రియా! అఖిలాండకోటిరక్షక ।లాలీ।

సంపూర్ణము
మంగళం మహత్